వ్యాపారం కోసం ఇబ్బంది పెడతారా ?

● దర్బార్ వైన్స్ ఏర్పాటుపై ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఆగ్రహం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మీ వ్యాపారం కోసం స్థానికులు, ప్రయాణికులను ఇబ్బంది పెట్టడం సరైందేనా? అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ప్రశ్నించారు. శిల్పా అవెన్యూ నివాసితుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే, కార్పొరేటర్ అక్కడ కొత్తగా ఏర్పాటు చేస్తున్న దర్బార్ వైన్స్ దుకాణాన్ని సోమవారం పరిశీలించారు. పక్కనే నివాసాలు, పార్కు, నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడం తగదన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగిస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. అనుమతులు ఉన్నాయని చెప్పడంతో నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. తక్షణమే పనులు ఆపేసి వెళ్లిపోవాలని సిబ్బందిని ఆదేశించారు. మీ వల్ల బుద్ధ వర్టెక్స్, శిల్పా ఎవెన్యూ, కల్వరి టెంపుల్‌కు వెళ్లే వారు ఇబ్బంది పడతారన్నారు. వైన్స్‌ను ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ వందలాదిమంది ప్లకార్డులతో నిరసన తెలిపారు. వైన్స్ షాపు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే, కార్పొరేటర్ హామీ ఇవ్వడంతో కాలనీవాసులు శాంతించారు. కార్యక్రమంలో ప్రభాకర్, కామిరెడ్డి హర్షవర్ధన్, పర్చూరి అయ్యప్ప, శ్రీకాంత్‌రెడ్డి, జీఎం రావు తదితరులు ఉన్నారు.


వైన్స్ దుకాణం ఏర్పాటును ఆపేయాలంటున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్


సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించండి

హైదర్‌నగర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ కమల ప్రసన్ననగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ మాధవరం రోజాదేవి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీ రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, శ్రీశైలం గౌడ్, అంజనేయులు, వెంకటేష్‌గౌడ్, చలమయ్య తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న డాక్టర్లు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది

ఎయిడ్స్ నివారణలో భాగస్వాములు కావాలి

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎయిడ్స్ నివారణలో అందరూ భాగస్వాములు కావాలని ప్రముఖ హెచ్ఐవీ వైద్యనిపుణుడు డా.ఎం. సత్యనారాయణ అన్నారు. ఐఎంఏ కూకట్‌పల్లి శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా కేపీహెచ్‌బీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది ప్లకార్డులు పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి డా.ఎస్‌వీఎస్ రవికృష్ణ, మాజీ అధ్యక్షుడు డా. శ్రీధర్‌రావు తదితరులు ఉన్నారు.


కార్పొరేటర్ సబీహా బేగంకు వినతిపత్రం అందజేస్తున్న ఉర్సు కమిటీ ప్రతినిధులు

ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు చేయండి

అల్లాపూర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రతీయేటా నిర్వహించే ఖాజా గరీబ్ నవాజ్ ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని, యాత్రికులకు సదుపాయాలు కల్పించాలని దర్గా ఉర్సు కమిటీ సభ్యులు కార్పొరేటర్ సబీహా బేగంను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మైనుద్దీన్, అయూబ్, ఫారూఖ్, పార్వతి, సన్నజాజుల లక్ష్మి పాల్గొన్నారు.



కేక్‌కట్ చేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే రాము జన్మదిన వేడుకలు

హైదర్‌నగర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము జన్మదిన వేడుకలను సోమవారం కూకట్‌పల్లిలోని పలు ప్రాంతాల్లో ఆయన అభిమానులు, నాయకులు నిర్వహించారు. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, రమ్యగ్రౌండ్స్ ప్రాంతాల్లో ఉన్న తెలుగుదేశం అభిమానులు కేక్‌కట్ చేసి, బాణసంచాకాల్చి సంబరాలు చేసుకున్నారు. కేపీహెచ్‌బీ, ఈఎస్ఐ హాస్పిటల్ వద్ద పేదలకు అన్నదానం చేశారు. రాము రాజకీయంగా మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని జేఎన్‌టీయూ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అట్లూరి దీపక్ చౌదరి, చెరుకూరి రవి, కంకణంపాటి కృష్ణకిషోర్, ఆర్‌కే చౌదరి తదితరులు పాల్గొన్నారు.


అమ్మవారికి ఒడిబియ్యం, వస్త్రాలు అందజేస్తున్న నాయినేని చంద్రకాంత్, శ్రీలత

ఘనంగా చౌడేశ్వరి మాత ఆలయ వార్షికోత్సవం

హైదర్‌నగర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ సుమిత్రనగర్‌లోని చౌడేశ్వరి మాత ఆలయం మొదటి వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఒడిబియ్యం, వస్త్రాలను కాంగ్రెస్ వివేకానందనగర్ నాయకులు నాయినేని చంద్రకాంత్, శ్రీలత అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొత్త మద్యం దుకాణాలు ప్రారంభం

కూకట్‌పల్లి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): బాలానగర్, కూకట్‌పల్లి ఎక్సైజ్ కార్యాలయం పరిధిలో కొత్తగా 42 మద్యం దుకాణాలు సోమవారం ప్రారంభమయ్యాయి. పాత దుకాణాల గడువు నవంబరు 30తో ముగియడంతో రెండేళ్ల కాలపరిమితికి లాటరీ పద్ధతిలో లైసెన్స్ పొందిన దుకాణదారులు మద్యం విక్రయించేందుకు సిద్ధమయ్యారు. దుకాణాల ప్రారంభోత్సవం సందర్భంగా పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే దుకాణాలు సందడిగా కనిపించాయి. ఈ సందర్భంగా బాలానగర్, కూకట్‌పల్లి ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వోలు రమణయ్య, వై. నాగేందర్ మాట్లాడుతూ మద్యం దుకాణదారులు ఎక్సైజ్ శాఖ నిబంధనలు పాటించాలన్నారు. దుకాణాల్లో కాకుండా ఇతర ప్రాంతాల్లో మద్యం విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వృద్ధురాలి అదృశ్యం


రాజులమ్మ

హైదర్‌నగర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఓ వృద్ధురాలు అదృశ్యమైంది. కేపీహెచ్‌బీ కాలనీలో నివసిస్తున్న రాజులమ్మ(65) మానసిక సమస్యతో బాధపడుతోంది. గతనెల 28వ తేదీ ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆమె ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాలనీల అభివృద్ధికి కృషి

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


పీజేఆర్‌నగర్ కాలనీలో ప్రభుత్వ స్థలం చుట్టూ ప్రహరీ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కాలనీల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ఆరెపూడి గాంధీ అన్నారు. సోమవారం వివేకానందనగర్ డివిజన్ కమల ప్రసన్ననగర్‌లో ఎమ్మెల్యే నిధులు రూ. 8 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీహాల్ మొదటి అంతస్తును, ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ కమ్యూనిటీహాల్‌ను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాలనీల్లో సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హెల్పింగ్ హ్యాండ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. శిబిరానికి హాజరైన వారికి పలు రకాల వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి కళ్లజోళ్లు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను పరిరక్షిస్తాం

ప్రభుత్వ స్థలాలను పరిరక్షిస్తామని, ఆక్రమించి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హెచ్చరించారు. సోమవారం ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పీజేఆర్‌నగర్ కాలనీలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి పరిశీలించారు.స్థలం చుట్టు రూ.19లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మించడానికి జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోడ నిర్మాణం పూర్తయిన వెంటనే మొక్కలు నాటి ఉద్యానవనంలాగా తీర్చిదిద్దుతామని గాంధీ హామీ ఇచ్చారు. ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఏఈ శ్రావణి, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు, నిజామాబాద్ జిల్లాల

బీజేపీ ఇన్‌చార్జిలుగా నరేష్, కాంతారావు

హైదర్‌నగర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): బీజేపీ ములుగు ఇన్‌చార్జిగా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ కొరదాల నరేష్‌ను, నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జిగా పార్టీ సీనియర్ నాయకుడు మాధవరం కాంతారావును రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు నియమించారు. నాయకులు, కార్యకర్తలు సోమవారం వారిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేష్, కాంతారావు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కల్యాణి దుర్గాప్రసాద్, నరేందర్‌రెడ్డి, వంశీరెడ్డి, అరుణ్, నర్సింగరావు, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



నరేష్, కాంతారావును సన్మానిస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు

గిగ్ కార్మికుల రక్షణ చట్టం రూపకల్పనకు సూచనలు

మంత్రికి వినతిపత్రం అందజేసిన సీఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు

మియాపూర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం గిగ్ కార్మికుల రక్షణ చట్టాన్ని రూపొందించేందుకు సూచనలతో కూడిన పత్రాన్ని కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి సీఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు అందజేశారు. సోమాజిగూడలోని ఆయన నివాసంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నీలం రాజశేఖర్ రెడ్డి రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డా. టి.సురేష్‌బాబు సోమవారం కలిసి పలు సూచనలు చేశారు. నీలం రాజశేఖర్ రెడ్డి పరిశోధన కేంద్రం దేశంలో మొట్టమొదటి సారిగా గిగ్ ఎకనామీపై సెమినార్ నిర్వహించింది. ఈ సెమినార్‌లో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ మాజీ లేబర్ కమిషనర్, డా. కింగ్‌షుక్ సర్కార్, గిగ్ కార్మిక ఫెడరేషన్ నాయకులు షేక్ సలాహుద్దీన్, ఉబర్, ఓలా, స్విగ్గీ, జొమాటో వంటి సంస్థల గిగ్ కార్మికులు పాల్గొన్నారు. గిగ్ కార్మికుల సవాళ్లు, అవకాశాలు, సమస్యల పరిష్కారాలపై చర్చించి నివేదికను రూపొందించారు. ఈ నివేదికను వారు మంత్రికి అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకువస్తున్న గిగ్ కార్మికుల సంరక్షణ చట్టాన్ని అధ్యయనం చేసి మరిన్ని సూచనలు చేయాలని మంత్రి వివేక్ వెంకటస్వామి కోరినట్లు సీఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి తెలిపారు.


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న వెంకట్‌రెడ్డి తదితరులు




కొమ్మలు నరికారు.. తరలించలేదు

విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా మూడు రోజుల క్రితం భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-1లో చెట్ల కొమ్మలను టీజీఎస్‌పీడీసీఎల్ సిబ్బంది నరికారు. కొమ్మలను అక్కడే వదిలేశారు. చెట్లకొమ్మలను అక్కడి నుంచి తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, ఆంధ్రజ్యోతి

డీసీఎం ఢీకొని బాలుడి మృతి

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): డీసీఎం ఢీకొని ఓ బాలుడు మృతి చెందాడు. ఈ సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆలేటి బాలకిషోర్(14) సోమవారం మధ్యాహ్నం 1.30 గంటలకు గూడ్స్‌షెడ్డు రోడ్డులో స్నేహితుడితో కలిసి స్కూటీపై జనతానగర్‌లో ఇంటికి వెళ్తున్నాడు. వేగంగా వచ్చిన డీసీఎం వారిని ఢీకొట్టడంతో వెనుక కూర్చున్న బాలకిషోర్ తీవ్రంగా గాయపడ్డాడు. సనత్‌నగర్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్కూటీ నడిపిన మరో బాలుడు చికిత్స పొందుతున్నాడు.

స్కూటీపై రూ. 6500 చలాన్ల రుసుం పెండింగ్ ఉంది. మృతుడి తండ్రి ఆలేటి లింగం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భ్రమరాంబికా మల్లికార్జుస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



అయ్యప్పస్వామి వార్షికోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి ఏవీబీ పురంలోగల భ్రమరాంబికా మల్లికార్జునస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేకపూజలు, హోమం నిర్వహించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్, కాంగ్రెస్ నాయకులు, భక్తులు పూజల్లో పాల్గొన్నారు. - కూకట్‌పల్లి, ఆంధ్రజ్యోతి

జీహెచ్‌ఎంసీ ప్రజావాణికి 28 ఫిర్యాదులు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. 28 ఫిర్యాదులు వచ్చాయి. టౌన్‌ప్లానింగ్‌కు-14, ఇంజనీరింగ్‌కు-11, పార్కులు, ఎంటమాలజీ, శానిటేషన్ విభాగాలకు ఒక్కొక్క ఫిర్యాదు వచ్చినట్లు జోనల్ ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

సెల్లార్‌లో వైన్‌షాపును తొలగించండి

హైదర్‌నగర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): భాగ్యనగర్ కాలనీల్లో సెల్లార్‌లో నిర్వహిస్తున్న వైన్ షాపును తొలగించాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అధికారులను ఆదేశించారు. సోమవారం కూకట్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వైన్‌షాపు తొలగించాలని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, చంద్రకాంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా రూ. 29, వంకాయ 28, బెండకాయ 52, పచ్చిమిర్చి 45, బజ్జీమిర్చి 50, కాకరకాయ 36, బీరకాయ 35, క్యాబేజీ 18, బీన్స్ 50, క్యారెట్ 50, గోబీపువ్వు 30, దొండకాయ 28, చిక్కుడుకాయ 50, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 28, క్యాప్సికం 55, ఆలుగడ్డ 25, కీర 16, దోసకాయ 26, సొరకాయ 20, పొట్లకాయ 20, కంద 40, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 18, మామిడి కాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు 12-16, మునగకాయలు 16-20, పచ్చిబఠాణి 80, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండుమిర్చి 200, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండు మిర్చి 80, ఉసిరి 60, కరివేపాకు 100, పర్వల్ రూ.65, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 105. పైన పేర్కొన్న ధరలు మంగళవారం రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.


గీతా జయంతిలో పాల్గొన్న భక్తులు

భక్తి శ్రద్ధలతో గీతా జయంతి

అల్లాపూర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ డివిజన్ పరిధిలోని మోతీనగర్ శ్రీ శృంగేరి శారదా శంకర మఠంలో సోమవారం గీతా జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు రోజులుగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం భగవద్గీత సామూహిక పఠనం, అష్టోత్తర నామార్చన, విష్ణు సహస్ర నామార్చన, గీతా పారాయణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


భక్త కనకదాసు జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ మహేందర్ తదితరులు

భక్త కనకదాసు సందేశాలు స్ఫూర్తిదాయకం

కూకట్‌పల్లి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): భక్త కనకదాసు సమాజానికి స్ఫూర్తిదాయకమైన సందేశాలు అందించారని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. మోతీనగర్‌లో కురుమ సంఘం ఆధ్వర్యంలో కమ్యూనిటీహాల్‌లో భక్త కనకదాసు జయంతిని సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ మాట్లాడుతూ భక్తకనకదాసు చేసిన సేవలను కొనియాడారు. బీజేవైఎం అధ్యక్షుడు లింగమూర్తి, బీజేపీ నాయకులు ఐలయ్య, రవిగౌడ్, శ్రీనివాసచారి, ఓబీసీ మోర్చా నాయకుడు సతీష్‌చారి పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో మియాపూర్

● గతంలో శివారు ప్రాంతం
● ప్రస్తుతం నగరం నడిబొడ్డుకు దీటుగా అభివృద్ధి


మియాపూర్ ప్రాంతం

మియాపూర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఐటీ జోన్‌గా ప్రసిద్ధిగాంచిన శేరిలింగంపల్లి నియోజకవర్గం నగరానికి మూల కేంద్రంగా మారింది. ఒకప్పుడు నగర శివారుగా ఉన్న మియాపూర్ ప్రాంతం ప్రస్తుతం అభివృద్ధిలో మహానగరంతో పోటీపడుతోంది. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన వేలం పాటలో నియోజకవర్గం పరిధిలో ఉన్న రాయదుర్గం ప్రాంతంలో ఎకరం భూమి రూ.177 కోట్లకు పైచిలుకు ధర పలికింది. ఈ నేపథ్యంలో ఒకప్పుడు కుగ్రామంగా ఉన్న మియాపూర్ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో రియల్ ఎస్టేట్ రంగంలో నిర్మాణాలు పెరిగాయి. మియాపూర్-బొల్లారం రోడ్డులో ఆకాశహర్మ్యాలను తలపించే 40 అంతస్తుల టవర్లు 8 నిర్మాణంలో ఉన్నాయి. మియాపూర్ చౌరస్తా నుంచి గంగారం వరకు అగ్రశ్రేణి నిర్మాణ సంస్థలు బహుళ అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నాయి. మరోపక్క మాల్స్, సూపర్ మార్కెట్లు, జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య సముదాయాలతో మియాపూర్ ప్రాంతం ఒకప్పటి నగర నడిబొడ్డును మించిపోయేలా దూసుకుపోతుంది. గతంలో పంజాగుట్ట, కోఠి, అమీర్‌పేట, కూకట్‌పల్లి ప్రాంతాల్లో ఉన్న ట్రాఫిక్‌ను మించి వాహనాల రద్దీ పెరిగింది.

అన్ని వర్గాల ప్రజలకు అనువుగా..

ఒకవైపు ఐడీఏ బొల్లారం, మరోవైపు బీహెచ్‌ఈఎల్ పటాన్‌చెరు పారిశ్రామిక వాడల మధ్య ఐటీ జోన్‌గా మియాపూర్ మారింది. ఈ ప్రాంతం నివాస యోగ్యంగా ఉండటంతో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, మధ్యతరగతి, సామాన్య ఉద్యోగులు సైతం ఎక్కువగా స్థిరపడుతున్నారు. దీంతో ఈ ప్రాంతంలో జనసాంద్రత పెరుగుతోంది.

ఇక్కడ గజం భూమి ధర రూ.లక్ష నుంచి రెండు లక్షల వరకు పలుకుతుండగా, కమర్షియల్ భూమి రెండున్నర లక్షల నుంచి ప్రారంభమవుతోంది. కమర్షియల్ కాంప్లెక్స్‌లలో చదరపు గజానికి 5000 నుంచి 8000 వరకు ధర పలుకుతోంది. మరోవైపు చెరువులు కబ్జా కోరల నుంచి బయటపడి ఆహ్లాదకరంగా మారుతున్నాయి. చెరువుల సమీపంలో ఉన్న అపార్ట్‌మెంట్‌లు, గేటెడ్ కమ్యూనిటీల పరిసరాలు శోభాయమానంగా మారడంతో కొనుగోలుదారులు ఆకర్షితులవుతున్నారు. దీంతో ఈ ప్రాంతం అభివృద్ధిలో దూసుకెళ్తోంది.


మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేస్తున్న పల్లా వెంకట్‌రెడ్డి, నెల్లికంటి సత్యం, సురేష్‌బాబు తదితరులు

గిగ్ కార్మికుల రక్షణ చట్టం రూపకల్పనకు సూచనలు

- మంత్రికి వివరించి వినతిపత్రం ఇచ్చిన సీఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు

మియాపూర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం గిగ్ కార్మికుల రక్షణ చట్టాన్ని రూపొందించేందుకు పలు సూచనలతో కూడిన పత్రాన్ని కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి సీఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు అందజేశారు. సోమాజిగూడలోని ఆయన నివాసంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నీలం రాజశేఖర్ రెడ్డి రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డా. టి.సురేష్‌బాబు కలిసి పలు సూచనలు చేశారు. నీలం రాజశేఖర్ రెడ్డి పరిశోధన కేంద్రం దేశంలో మొట్టమొదటి సారిగా గిగ్ ఎకనామీపై సెమినార్ నిర్వహించింది. ఈ సెమినార్‌లో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ మాజీ లేబర్ కమీషనర్, డా. కింగ్‌షుక్ సర్కార్, గిగ్ కార్మిక ఫెడరేషన్ నాయకులు షేక్ సలాహుద్దీన్, ఉబర్, ఓలా, స్విగ్గీ, జొమాటో వంటి సంస్థల గిగ్ కార్మికులు పాల్గొన్నారు. గిగ్ కార్మికుల సవాళ్లు, అవకాశాలు, సమస్యల పరిష్కారాలపై చర్చించి నివేదికను రూపొందించారు. ఈ నివేదికను వారు మంత్రికి అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకువస్తున్న గిగ్ కార్మికుల సంరక్షణ చట్టాన్ని అధ్యయనం చేసి మరిన్ని సూచనలు చేయాలని మంత్రి వివేక్ వెంకటస్వామి కోరినట్లు సీఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి తెలిపారు.


నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జిగా నియమితులైన మాధవరం కాంతారావుకు శుభాకాంక్షలు చెబుతున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

బీజేపీ జిల్లా అధ్యక్షులకు శుభాకాంక్షలు

హైదర్‌నగర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ సీనియర్ నేత డాక్టర్ కొరదాల నరేష్‌ను పార్టీ అధిష్టానం ములుగు జిల్లా ఇన్‌చార్జిగా నియమించింది. ఈ సందర్భంగా సోమవారం పలువురు నాయకులు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నరేష్ మాట్లాడుతూ.. పార్టీ కోసం పనిచేయడానికి ముందుంటానని, కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తామన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కల్యాణి దుర్గాప్రసాద్, నరేందర్‌రెడ్డి, వంశీరెడ్డి, అరుణ్, నర్సింగరావు, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ ఇన్‌చార్జిగా కాంతారావు..

బీజేపీ సీనియర్ నేత మాధవరం కాంతారావును నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జిగా నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాంతారావు మాట్లాడుతూ.. తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.


అమ్మవారికి ఒడిబియ్యం, వస్త్రాలు అందజేస్తున్న చంద్రకాంత్, శ్రీలత

ఘనంగా చౌడేశ్వరి మాత ఆలయ వార్షికోత్సవం

హైదర్‌నగర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ సుమిత్రనగర్‌లోని చౌడేశ్వరి మాత ఆలయం మొదటి వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్, శ్రీలత అమ్మవారికి ఒడిబియ్యం, వస్త్రాలను సమర్పించారు. వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ నందా, లక్ష్మీనారాయణ తదితరులు

ఘనంగా భగవద్గీత జయంతి

గచ్చిబౌలి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ హనుమాన్ నగర్‌లోని శారద హైస్కూల్‌లో సోమవారం భగవద్గీత జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేపల్లి నందా, సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సనాతన సింధు సత్సంగ్ ట్రస్ట్ చైర్మన్ స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి రచించిన భగద్గీత శ్లోక అండ్ తాత్పర్యం పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయాల్లో గీతాజయంతి వేడుకలు..

భెల్‌కాలనీ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మార్గశిర ఏకాదశి, గీతాజయంతి పర్వదినం సందర్భంగా సోమవారం బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్, ఎంఐజీ, విద్యుత్ నగర్‌లలోని ఆలయాల్లో విశేష పూజలు జరిగాయి. భెల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర-యోగేశ్వర స్వామి దేవస్థానంలోని అన్ని ఉపాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి గీతా జయంతిని ఘనంగా నిర్వహించారు. అభిషేక లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, రుక్మిణీసత్యభామ సమేత మురళీకృష్ణ స్వామి ఆలయాల్లో విశేష అర్చనలు నిర్వహించారు. ఎంఐజీకాలనీలోని రామాలయంలో గీతాజయంతి సందర్భంగా విశేష పూజలు జరిగాయి.

లేబర్ షెడ్లలో చెలరేగిన మంటలు

చందానగర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జవహర్‌నగర్ కాలనీ సమీపంలో ఎన్.వి.ఎస్ యాంపిల్ హోమ్స్ భవన నిర్మాణ జరుగుతున్న ప్రాంతంలోని లేబర్ షడ్లలో మంటలు చెలరేగాయి. స్థానికుల సమాచారంతో అక్కడకు చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించలేదు. అయితే ఎలాంటి దీనిపై ఫిర్యాదు అందలేదని, వస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని చందానగర్ ఇన్‌స్పెక్టర్ సుంకరి విజయ్ తెలిపారు.

అభివృద్ధి పథంలో మియాపూర్

- గతంలో శివారు ప్రాంతం
- ఇప్పుడు నగర నడిబొడ్డుకు దీటుగా అభివృద్ధి
- నివసించేందుకు ఆసక్తి చూపుతున్న సాఫ్ట్‌వేర్, చిన్నస్థాయి ఉద్యోగులు


మియాపూర్ ప్రాంతం

మియాపూర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఐటీ జోన్‌గా ప్రసిద్ధిగాంచిన శేరిలింగంపల్లి నియోజకవర్గం నగరానికి మూల కేంద్రంగా మారింది. ఒకప్పుడు నగర శివారుగా ఉన్న మియాపూర్ ప్రాంతం ఇప్పుడు అభివృద్ధిలో మహానగరంతో పోటీపడుతోంది. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన వేలం పాటలో నియోజకవర్గం పరిధిలో ఉన్న రాయదుర్గం ప్రాంతంలో ఎకరం భూమి రూ.177 కోట్ల పైచిలుకు ధర పలికింది. ఈ నేపథ్యంలో ఒకప్పుడు కుగ్రామంగా ఉన్న మియాపూర్ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో రియల్ ఎస్టేట్ రంగంలో నిర్మాణాలు పెరిగాయి. మియాపూర్ బొల్లారం రోడ్డులో ఆకాశహర్మ్యాలను తలపించే 40 అంతస్తుల టవర్లు 8 వరకు నిర్మాణంలో ఉన్నాయి. అంతేకాకుండా మియాపూర్ చౌరస్తా నుంచి గంగారం వరకు ఇప్పటికే అగ్రశ్రేణి నిర్మాణ సంస్థలు బహుళ అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నాయి. మరోపక్క మాల్స్, సూపర్ మార్కెట్లు, జాతీయ అంతర్జాతీయ వాణిజ్య సముదాయాలతో మియాపూర్ ప్రాంతం ఒకప్పటి నగర నడిబొడ్డును మించిపోయేలా దూసుకుపోతుంది. గతంలో పంజాగుట్ట, కోఠి, అమీర్‌పేట, కూకట్‌పల్లి ప్రాంతాల్లో ఉన్న ట్రాఫిక్‌ను మించి వాహనాల రద్దీ పెరిగింది.

అన్ని వర్గాల ప్రజలకు అనువుగా..

ఒకవైపు ఐడీఏ బొల్లారం, మరోవైపు బీహెచ్‌ఈఎల్ పటాన్‌చెరు పారిశ్రామిక వాడల మధ్య ఐటీ జోన్‌గా మియాపూర్ మారింది. ఈ ప్రాంతం నివాస యోగ్యంగా ఉండటంతో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, మధ్యతరగతి, సామాన్య ఉద్యోగులు సైతం ఎక్కువగా స్థిరపడుతున్నారు. దీంతో ఈ ప్రాంతంలో జనసాంద్రత పెరుగుతోంది. ఇక్కడ గజం భూమి ధర రూ.లక్ష నుంచి రెండు లక్షల వరకు పలుకుతుండగా కమర్షియల్ భూమి రెండున్నర లక్షల నుంచి ప్రారంభమవుతోంది. కమర్షియల్ కాంప్లెక్స్‌లలో చదరపు గజానికి 5000 నుంచి 8000 వరకు ధర పలుకుతోంది. మరోవైపు చెరువులు కబ్జా కోరల నుంచి బయటపడి ఆహ్లాదకరంగా మారుతున్నాయి. చెరువుల సమీపంలో ఉన్న అపార్ట్‌మెంట్‌లు, గేటెడ్ కమ్యూనిటీల పరిసరాలు శోభాయమానంగా మారడంతో కొనుగోలుదారులు ఆకర్షితులవుతున్నారు. దీంతో ఈ ప్రాంతం అభివృద్ధిలో దూసుకెళ్తోంది.

ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పీజేఆర్‌నగర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని ఆయన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి పరిశీలించారు. స్థలం చుట్టూ రూ.19లక్షలతో నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పీజేఆర్‌నగర్‌లోని ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించే కార్యక్రమంలో భాగంగా కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. గోడ నిర్మాణం పూర్తయిన వెంటనే మొక్కలు నాటి ఉద్యానవనంలా తీర్చిదిద్దుతామని చెప్పారు.


పీజేఆర్‌నగర్ కాలనీలో ప్రభుత్వ స్థలంలో ప్రహరీ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

కమ్యూనిటీ హాల్‌ను సద్వినియోగం చేసుకోవాలి..

వివేకానందనగర్ డివిజన్ కమలాప్రసన్ననగర్‌లో ఎమ్మెల్యే నిధులతో నిర్మించిన కమ్యూనిటీహాల్ మొదటి అంతస్తును కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమ్యూనిటీ హాల్‌ను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాలనీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజలకు ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ప్రజావాణి కార్యక్రమంలో..

కూకట్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీ గంగాధర్, అధికారులు, హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. ప్రతి ఫిర్యాదుపై స్పందించాలని, జవాబుదారీతనంగా ఉండాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఏఈ చిన్నారెడ్డి, ఈఈ గోవర్దన్, సిటీ ప్లానర్ తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా

- కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

గచ్చిబౌలి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. సోమవారం ఆయన శేరిలింగంపల్లి డివిజన్ సురభీ కాలనీలో అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ సమస్యలపై అధికారులు, స్థానికులతో ఆయన మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. చాలాకాలంగా సురభీ కాలనీలో మురుగునీటి సమస్య ఉందని, దానిని రెండు వారాల్లో పరిష్కరిస్తామన్నారు. స్థానికులు ఇబ్బందులను గుర్తించి ప్రత్యేక నిధులు మంజూరు చేసి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. చెత్త సేకరణపై ఆరా తీశారు. తడిపొడి చెత్త వేరుచేసి డంపింగ్ యార్డుకు తరలించాలని కార్మికులకు సూచించారు. దోమల నివారణ చర్యలు చేపట్టాలని, విద్యుత్ వైర్లు ఇళ్లపై వేలాడకుండా చూడాలని సంబంధిత అధికారులకు చెప్పారు. ఇంజనీరింగ్ విభాగం డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డాక్టర్ ఏఎంహెచ్‌ఓ శ్రీకాంత్‌రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్‌రెడ్డి పాల్గొన్నారు.


కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

అంబేడ్కర్ భవన్ నూతన కమిటీ ఎన్నిక

శేరిలింగంపల్లి డివిజన్‌లోని గోపీనగర్‌లో స్టేట్ మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్‌పర్సన్ రాగం సుజాతయాదవ్ తన సొంత ఖర్చులతో అంబేడ్కర్ భవనం నిర్మించారు. ఈ భవనంలో సోమవారం కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. అనంతరం భవనం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రమేష్, గౌరవ అధ్యక్షుడిగా మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, సలహాదారులుగా నర్సింహ, రవీందర్‌ను ఎన్నుకున్నారు.

కనులపండువగా అయ్యప్పస్వామి పడిపూజ

భెల్‌కాలనీ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎంఐజీకాలనీ పోచమ్మతల్లి దేవాలయ ప్రాంగణం శరణుఘోషతో మార్మోగింది. కాలనీ మాజీ కౌన్సిలర్ జి.మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప స్వామి మహాపడిపూజను ఘనంగా నిర్వహించారు. వందలాది మంది అయ్యప్పస్వాములు తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. ఆద్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా దేవతా మూర్తుల ఉత్సవ విగ్రహాలతో మండప ప్రాంగణం మొత్తం శోభాయమానంగా తీర్చిదిద్దారు. అయ్యప్పస్వామి ఆలయ పూజారులు మహాపడిపూజను నిర్వహించి విశేష హోమం చేశారు. సుమారు 4 వేల మంది భక్తులు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. శేరిలింగంపపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యదవ్, సింధు ఆదర్శ్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.


అయ్యప్పకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మీ వ్యాపారం కోసం ప్రజలను ఇబ్బంది పెడతారా?

- దర్బార్ వైన్స్ ఏర్పాటుపై ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాసరావు ఆగ్రహం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మీ వ్యాపారం కోసం స్థానికులు, ప్రయాణికులను ఇబ్బంది పెట్టడం సరైందేనా? అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ప్రశ్నించారు. శిల్పా అవెన్యూ నివాసితుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే, కార్పొరేటర్ అక్కడ కొత్తగా ఏర్పాటు చేస్తున్న దర్బార్ వైన్స్ దుకాణాన్ని సోమవారం పరిశీలించారు. పక్కనే నివాసాలు, పార్కు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడం తగదన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగిస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. అనుమతులు ఉన్నాయని చెప్పడంతో నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. తక్షణమే పనులు ఆపేసి వెళ్లిపోవాలని సిబ్బందిని ఆదేశించారు. మీ వల్ల బుద్ధ వర్టెక్స్, శిల్పా ఎవెన్యూ, కల్వరి టెంపుల్‌కు వెళ్లే వారు ఇబ్బంది పడతారన్నారు. వైన్స్‌ను ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ వందలాదిమంది ప్లకార్డులతో నిరసన తెలిపారు. వైన్స్ షాపు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే, కార్పొరేటర్ హామీ ఇవ్వడంతో కాలనీవాసులు శాంతించారు. ప్రభాకర్, కామిరెడ్డి హర్షవర్ధన్, పర్చూరి అయ్యప్ప, శ్రీకాంత్‌రెడ్డి, జీఎం రావు పాల్గొన్నారు.


వైన్స్ దుకాణం ఏర్పాటును ఆపేయాలంటున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

ఎయిడ్స్ నివారణలో అందరూ భాగస్వాములు కావాలి

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎయిడ్స్ నివారణలో అందరూ భాగస్వాములు కావాలని ప్రముఖ హెచ్‌ఐవీ వైద్యనిపుణుడు డా.ఎం. సత్యనారాయణ అన్నారు. ఐఎంఏ కూకట్‌పల్లి శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా కేపీహెచ్‌బీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది ప్లకార్డులు పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి డా.ఎస్‌వీఎస్ రవికృష్ణ, మాజీ అధ్యక్షుడు డా. శ్రీధర్‌రావు తదితరులు ఉన్నారు.



ర్యాలీలో పాల్గొన్న డాక్టర్లు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది


సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

శ్రీలా గార్డెన్‌లో సమస్యలు పరిష్కరిస్తాం

మియాపూర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీలా గార్డెన్ కాలనీలో సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులపై కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. శ్రీల గార్డెన్ కాలనీ వాసులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఎమ్మెల్యే గాంధీ సహకారంతో పరిష్కరిస్తామన్నారు. కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పనులను, సీసీ రోడ్ల పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని, తాగునీటి వసతిని మెరుగుపరుస్తామని చెప్పారు.


సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

సీసీ రోడ్డు పనుల పరిశీలన

హైదర్‌నగర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ కమలాప్రసన్ననగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ మాధవరం రోజాదేవి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీసీ రోడ్డుకు వాటర్ క్యూరింగ్ బాగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, శ్రీశైలం గౌడ్, ఆంజనేయులు, వెంకటేష్‌గౌడ్, చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

చందానగర్, డిసెబంరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ శశిరేఖ అధికారులకు సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్లకు చెందిన ప్రజలు ఫిర్యాదు చేశారు. టౌన్‌ప్లానింగ్ విభాగానికి 4, ఇంజనీరింగ్ విభాగానికి 2, శానిటేషన్‌కు 1 చొప్పున ఫిర్యాదులు అందినట్లు ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎంసీ నాగిరెడ్డి, ఏఎంహెచ్ డాక్టర్.రవి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

సాహిత్యంలో ఆధునికతను తెచ్చిన కవి గురజాడ

- ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు

రాయదుర్గం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): తెలుగు సాహిత్యంలో ఆధునికతను తెచ్చిన మహాకవి గురజాడ అప్పారావు అని హెచ్‌సీయూ పూర్వ తెలుగు శాఖ అధ్యక్షుడు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం గురజాడ వర్ధంతిని పురస్కరించుకుని ఆన్‌లైన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అమెరికా క్యాన్సర్ ఔషధ రూపకల్ప శాస్త్రవేత్త ఆచార్య గోపాలకృష్ణతో కలిసి దార్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఏడాది గురజాడ అప్పారావు జయంతి, వర్ధంతిని తెలుగు రాష్ట్రాలతో పాటు పలు దేశాల్లో నిర్వహిస్తున్నామన్నారు. గురజాడ రచనలు సామాజిక స్పృహ కలిగి ఉంటాయన్నారు.


జడ్‌సీకి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సమస్యలు పరిష్కరించాలని జడ్‌సీకి వినతి

గచ్చిబౌలి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ రోడ్లు, వీధి దీపాల సమస్యలపై సోమవారం బీఆర్ఎస్ నాయకులు జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడేను కలిసి వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి జడ్సీ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బాలరాజ్‌ముదిరాజ్, లక్ష్మణ్, సంతోష్, బాలచారి, మల్లేశ్, నందుచారి, కృష్ణ, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.


కార్పొరేటర్ సబీహ బేగంకు వినతిపత్రం అందజేస్తున్న ఉర్సు కమిటీ ప్రతినిధులు

ఉర్సుకు ఏర్పాట్లు చేయండి

అల్లాపూర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఏటా నిర్వహించే ఖాజా గరీబ్ నవాజ్ ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని, యాత్రికులకు సదుపాయాలు కల్పించాలని దర్గా ఉర్సు కమిటీ సభ్యులు కార్పొరేటర్ సబీహ బేగంను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మైనుద్దీన్, అయూబ్, ఫారూఖ్, పార్వతి, సన్నజాజుల లక్ష్మి పాల్గొన్నారు.



పూర్ణిమ స్కూల్ ముందు ధర్నా చేస్తున్న యూఎస్ఎఫ్ఐ నాయకులు

పూర్ణిమ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

● యూఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్

షాపూర్‌నగర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): నర్సరీ విద్యార్థిని పట్ల ఆయా అమానవీయంగా ప్రవర్తించిన ఘటనకు నిరసనగా పూర్ణిమ పాఠశాల యాజమాన్యంపై యూఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పాఠశాల ఎదుట యూఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బ్యాగారి వెంకటేష్ మాట్లాడుతూ, షాపూర్‌నగర్‌లోని పూర్ణిమ స్కూల్‌లో నర్సరీ విద్యార్థిని పట్ల ఆయా అనుచరించిన తీరు దుర్మార్గమని, పాఠశాల యాజమాన్యమే దీనికి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఎంఈఓ స్పందించాలన్నారు. అనంతరం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు చంద్రకాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు ఖుషి, నవదీప్, ధర్మ, యాదగిరి, ప్రవీణ్, భాను తదితరులు పాల్గొన్నారు.

దోబీఘాట్‌లో బిల్డింగ్, బోర్‌ను ఏర్పాటు చేయాలి

షాపూర్‌నగర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మోడ్రన్ దోబీఘాట్‌లో బిల్డింగ్, బోర్ ఏర్పాటు చేయాలని ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కోరారు. ఈ మేరకు సోమవారం డిప్యూటి కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. గాజులరామారం సర్కిల్ సూరారం డివిజన్‌లోని సర్వేనంబర్ 79/1లో ఒక ఎకరా ప్రభుత్వభూమిని మడేల ప్రజా రజక సేవా సంఘం దోభిఘాట్ నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం కేటాయించిందన్నారు. అధికారులు వెంటనే స్పందించి దోభిఘాట్ వద్ద భవనం, బోరు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చంద్రం, ఉపాధ్యక్షుడు అంజయ్య, ప్రధాన కార్యదర్శి మణిగొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గిగ్ కార్మికుల రక్షణ చట్టం రూపకల్పనకు సూచనలు

● మంత్రికి సీఆర్ ఫౌండేషన్ ప్రతినిధుల వినతి



మంత్రికి సూచనల పత్రాన్ని అందజేస్తున్న వెంకట్‌రెడ్డి తదితరులు

మియాపూర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం గిగ్ కార్మికుల రక్షణ చట్టాన్ని రూపొందించేందుకు సూచనల పత్రాన్ని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి సీఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు అందజేశారు. సోమాజిగూడలోని ఆయన నివాసంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నీలం రాజశేఖర్ రెడ్డి రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డా. టి.సురేష్‌బాబు కలిసి పలు సూచనలు చేశారు. నీలం రాజశేఖర్ రెడ్డి పరిశోధన కేంద్రం దేశంలో మొట్టమొదటి సారిగా గిగ్ ఎకనామీపై సెమినార్ నిర్వహించింది. ఈ సెమినార్‌లో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ మాజీ లేబర్ కమీషనర్, డా. కింగ్‌షుక్ సర్కార్, గిగ్ కార్మిక ఫెడరేషన్ నాయకులు షేక్ సలాహుద్దీన్, ఉబర్, ఓలా, స్విగ్గీ, జొమాటో వంటి సంస్థల గిగ్ కార్మికులు పాల్గొన్నారు. గిగ్ కార్మికుల సవాళ్లు, అవకాశాలు, సమస్యల పరిష్కారాలపై చర్చించి నివేదికను రూపొందించారు. ఈ నివేదికను వారు మంత్రికి అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకువస్తున్న గిగ్ కార్మికుల సంరక్షణ చట్టాన్ని అధ్యయనం చేసి మరిన్ని సూచనలు చేయాలని మంత్రి వివేక్ వెంకటస్వామి కోరినట్లు సీఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి తెలిపారు.



జడ్సీకి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సమస్యలు పరిష్కరించాలని జడ్సీకి వినతి

గచ్చిబౌలి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ రోడ్లు, వీధి దీపాల సమస్యలపై సోమవారం బీఆర్ఎస్ నాయకులు జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడేను కలిసి వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి జడ్సీ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్‌ముదిరాజ్, లక్ష్మణ్, సంతోష్, బాలచారి, మల్లేశ్, నందుచారి, కృష్ణ, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గీతాజయంతి వేడుకలు

భెల్‌కాలనీ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మార్గశిర ఏకాదశి, గీతాజయంతి పర్వదినం సందర్భంగా సోమవారం బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్, ఎంఐజీ, విద్యుత్ నగర్‌లలోని ఆలయాల్లో విశేష పూజలు జరిగాయి. భెల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర-యోగేశ్వర స్వామి దేవస్థానంలోని అన్ని ఉపాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి గీతా జయంతిని ఘనంగా నిర్వహించారు. అభిషేక లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, రుక్మిణీసత్యభామ సమేత మురళీకృష్ణ స్వామి ఆలయాల్లో విశేష అర్చనలు నిర్వహించారు. ఎంఐజీకాలనీలోని రామాలయంలో గీతాజయంతి సందర్భంగా విశేష పూజలు జరిగాయి.



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించండి

హైదర్‌నగర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ కమల ప్రసన్ననగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ మాధవరం రోజాదేవి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీ రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, శ్రీశైలం గౌడ్, ఆంజనేయులు, వెంకటేష్‌గౌడ్, చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉర్సుకు ఏర్పాట్లు చేయండి




కార్పొరేటర్ సబీహబేగంకు వినతిపత్రం అందజేస్తున్న ఉర్సు కమిటీ ప్రతినిధులు

అల్లాపూర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రతీయేటా నిర్వహించే ఖాజా గరీబ్ నవాజ్ ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని, యాత్రికులకు సదుపాయాలు కల్పించాలని దర్గా ఉర్సు కమిటీ సభ్యులు కార్పొరేటర్ సబీహబేగంను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మైనుద్దీన్, అయూబ్, ఫారూఖ్, పార్వతి, లక్ష్మి పాల్గొన్నారు.

పట్టపగలే

విద్యుత్ వెలుగులు

కుత్బుల్లాపూర్‌లో నిరంతరం వీధి దీపాలు ● పట్టించుకోని అధికారులు



ప్రసూననగర్‌లో..

కుత్బుల్లాపూర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వృథాను అరికట్టాలని ప్రభుత్వాలు సూచిస్తున్నా.. కుత్బుల్లాపూర్‌లో అది సక్రమంగా అమలు కావడం లేదు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీలలో పగలు, రాత్రి అనే తేడా లేకుండా వెలుగుతున్న వీధి దీపాలు.. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యాన్ని చూపుతున్నాయి. దీంతో విలువైన విద్యుత్ వృథా అవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు స్పందించి వీధి దీపాలకు ఆన్, ఆఫ్ స్విచ్చులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతుతున్నారు.

పగలు, రాత్రి అనే తేడా లేకుండా..

కుత్బుల్లాపూర్ సర్కిల్‌లోని వాజ్‌పేయినగర్, ప్రసూననగర్, వివేకానందనగర్, అంబేడ్కర్‌నగర్, సంజీవయ్యనగర్, రామకృష్ణనగర్ తదితర ప్రాంతాల్లో రోజుల తరబడి వీధి దీపాలు రాత్రి వేళల్లోనే కాదు.. పగలూ వెలుగుతున్నాయి. దీంతో విద్యుత్ వృథా అవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యుత్‌ను పొదుపు చేసి అభివృద్ధికి బాటలు వేయండి అంటూ ప్రభుత్వ కార్యాలయాలలో సూచికల బోర్డులు పెట్టే అధికారులు, వారి విషయానికి వచ్చే సరికి ఏ మాత్రం నిబంధనలు పాటించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. టైమర్లు లేకపోవడం వల్లనే ఇలా జరుగుతుందని, వీధి దీపాలకు టైమర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో టైమర్లు ఉన్నా... అవి పని చేయడం లేదు. వాటికి మరమ్మతులు చేస్తే బాగుటుందని స్థానికులు విద్యుత్ అధికారులను కోరుతున్నారు.



వాజ్‌పేయినగర్ రోడ్డులో పగలు వెలుగుతున్న వీధి దీపాలు



వివేకానందనగర్- ప్రసూననగర్ రోడ్డులో..

టైమర్లు ఏర్పాటు చేస్తాం

కుత్బుల్లాపూర్ సర్కిల్‌లోని కొన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు పగటి వేళల్లో వెలుగుతున్న విషయం విద్యుత్ అధికారుల దృష్టికి వచ్చింది. కొన్నింటికి టైమర్లు అమర్చాం. మరికొన్నింటికి త్వరలో అమర్చుతాం. పగటి సమయంలో వీధి దీపాలు ఎక్కడ వెలుగుతున్న మా దృష్టికి తీసుకువస్తే వాటికి టైమర్లు, ఇతర మరమ్మతులు చేస్తాం.

- రఘుపతిరెడ్డి, విద్యుత్ డీఈ

భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): తత్వ మసిసేవా సమాజం కుత్బుల్లాపూర్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 6న నిర్వహించనున్న 18 పడుల మహాపడిపూజ కార్యక్రమంలో స్వాములకు, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధికారులు, సేవా సమాజం సభ్యులకు సూచించారు. ఈ మేరకు మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సేవా సమాజం సభ్యులతో కలిసి సోమవారం పడిపూజ జరుగు ప్రాంతాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహాపడిపూజ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేయాలని నిర్వాహకులకు సూచించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా సిబ్బందిని నియమించాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో తత్వ సేవా సంఘం సభ్యులు చంద్రం, స్వామి, మురళీకృష్ణ, జైహిందు, కృష్ణారెడ్డి, శివకుమార్, సిద్ధిరాములు, సంపత్, మాధవరెడ్డి, నరేందర్‌రెడ్డి, నగేష్, బాలమల్లేష్, విజయ్, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో కలిసి స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

జీడిమెట్ల, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం సుభాష్‌నగర్ డివిజన్ పైపులైన్ రోడ్డులో సాగుతున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను వివిధ శాఖల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఈ స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను దాదాపు రూ.56కోట్లతో చేపడుతున్నామని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, పేట్‌బషీరాబాద్ ఏసీపీ వెంకట్‌రామిరెడ్డి, మేడ్చల్ ట్రాఫిక్ సీఐ మధుసూదన్, జీహెచ్ఎంసీ ప్రాజెక్టు ఈఈ శ్రీనాథ్‌రెడ్డి, డీఈఈ వెంకటరమణ, ఏఈఈ శోభన్, కుత్బుల్లాపూర్ ఈఈ లక్ష్మీగణేష్, డీఈ పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

● టీయూడబ్ల్యూజే షాపూర్‌నగర్ అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి



ధర్నా పోస్టరును ఆవిష్కరిస్తున్న జర్నలిస్టులు

షాపూర్‌నగర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే షాపూర్ నగర్ అధ్యక్షుడు గోలిపల్లి దయాకర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంపై సోమవారం షాపూర్‌నగర్‌లో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా, ప్రధాన కార్యదర్శి మల్లేష్‌యాదవ్‌తో కలిసి వారు జర్నలిస్టుల గర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ సలహాదారు గుంటూరు శేఖర్‌తో కలిసి వారు మాట్లాడారు. జర్నలిస్టుల డిమాండ్లను పరిష్కారించాలని ఈ నెల 3న నిర్వహించ తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యల పట్ల తీవ్రమైన నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందన్నారు. 12 సంవత్సరాలుగా జర్నలిస్టుల జీవితాలు ఏ మాత్రం మెరుగుపడలేదని వారు ఆరోపించారు. అక్రిడేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నెల 3న టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్‌ఆలీ, ప్రధానకార్యదర్శి రాంనారాయణ, యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. సంఘం కోశాధికారి శర్మ, జర్నలిస్టులు వెంకట్‌రెడ్డి, మూర్తి, సురేష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, ప్రవీణ్, సైదులు, సంతోష్, రాజిరెడ్డి, సంతోష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కిష్టయ్య సేవలు మరువలేనివి



కిష్టయ్య చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న జాతీయ ముదిరాజ్ మహాసభ కార్యదర్శి వీరేష్ తదితరులు

కుత్బుల్లాపూర్/ జీడిమెట్ల/ నిజాంపేట్, డిసెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణా రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన కానిస్టేబుల్ కిష్టయ్య సేవలు మరువలేనివని ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి స్వామి, ఫిషరీష్ కార్పొరేషన్ మేడ్చల్ జిల్లా చైర్మన్ మన్నె రాజు, జాతీయ ముదిరాజ్ మహాసభ కార్యదర్శి కాసాని వీరేష్‌లు కొనియాడారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తా వద్ద సోమవారం నిర్వహించిన పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకల్లో స్వామి, కోల రవీందర్ ముదిరాజ్, గుమ్మడి మధుసూదన్, రాజు, రామకృష్ణముదిరాజ్, పెంటయ్య పాల్గొని నివాళులర్పించారు. సూరారంకాలనీ తెలుగు తల్లినగర్‌లో మన్నె రాజు, గుబ్బల లక్ష్మీనారాయణ, తారాసింగ్, శంకర్, శ్యామ్, అశోక్, వెంకటస్వామి పాల్గొని కిష్టయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

● తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమ తొలి అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా గన్‌పార్కు వద్ద, తెలంగాణ ముదిరాజ్‌భవన్ వద్ద, ఉస్మానియా యూనివర్సిటీ వద్ద జరిగిన వర్ధంతి వేడుకల్లో జాతీయ ముదిరాజ్ మహాసభ కార్యదర్శి కాసాని వీరేష్, బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిష్టయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



డీసీ నర్సింహకు ఫిర్యాదు పత్రం అందజేస్తున్న ప్రజలు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని డీసీలు నర్సింహ, మల్లారెడ్డిలు అధికారులను ఆదేశించారు. కుత్బుల్లాపూర్, గాజురాలరామారం జంట సర్కిళ్ల పరిధిలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. కుత్బుల్లాపూర్‌లో ఏడు దరఖాస్తులు, గాజులరామారం సర్కిల్ పరిధిలో 11 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

పేట్‌బషీరాబాద్‌లో..

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని ఏపీహెచ్‌బీ కాలనీలోని కుత్బుల్లాపూర్ జలమండలి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 5 ఫిర్యాదులు వచ్చాయని జలమండలి జీఎం మాధవి తెలిపారు. వీలైనంత త్వరలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె వారికి హామీనిచ్చారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎంలు, మేనేజర్‌లు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు: ఎమ్మెల్యే

హైదర్‌నగర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పీజేఆర్‌నగర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని ఆయన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి పరిశీలించారు. స్థలం చుట్టూ రూ.19లక్షలతో నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పీజేఆర్‌నగర్‌లోని ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించే కార్యక్రమంలో భాగంగా కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. గోడ నిర్మాణం పూర్తయిన వెంటనే మొక్కలు నాటి ఉద్యానవనంలా తీర్చిదిద్దుతామని చెప్పారు.

● వివేకానందనగర్ డివిజన్ కమలాప్రసన్ననగర్‌లో ఎమ్మెల్యే నిధులతో నిర్మించిన కమ్యూనిటీహాల్ మొదటి అంతస్తును కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన గుండ్లపోచంపల్లిలో జరిగింది. పేట్‌బషీరాబాద్ సీఐ విజయ్‌వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. గుండ్లపోచంపల్లికి చెందిన యాదగిరి (65) శనివారం రాత్రి ఇంటి సమీపంలోని కిరాణా దుకాణంలో పెరుగు తెచ్చుకునేందుకు రోడ్డు దాటుతున్నాడు. ఆ సమయంలో గుర్తు తెలియని వాహనం యాదగిరిని ఢీకొట్టింది. వెంటనే అతను తీవ్రమైన గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు.



విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడిస్తున్న అడిషనల్ డీసీపీ పురుషోత్తం

ఆభరణాల చోరీ కేసులో ముగ్గురి అరెస్ట్

● పరారీలో మరో ముగ్గురు

● వివరాలు వెల్లడించిన అదనపు డీసీపీ పురుషోత్తం

దుండిగల్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): గోడకు కన్నం వేసి 15 కిలోల వెండి ఆభరణాలు దొంగిలించిన అంతర్రాష్ట్ర దొంగల ముఠాను దుండిగల్ పోలీసులు అరెస్టు చేసి సోమవారం రిమాండ్‌కు తరలించారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేడ్చల్ డివిజన్ అడిషనల్ డీసీపీ పురుషోత్తం వివరాలు వెల్లడించారు. అక్టోబరు నెల 7న బౌరంపేటలోని సోమేశ్వర బంగారం దుకాణంలో జరిగిన చోరీ కేసులో రాజస్థాన్ రాష్ట్రం కసెచా గ్రామానికి చెందిన చేతన్ ప్రకాష్, అదే రాష్ట్రానికి చెందిన సిరాజుద్దీన్, కాలు కేజ్ కలురం ఈ ముగ్గురితో పాటు అదే ప్రాంతానికి చెందిన నాథూరామ్, మహేందర్, జైతారామ్‌గోవింద్‌లు కలిసి మౌలాలిలో ఉంటూ వివిధ పనులు చేస్తుంటారు. ఈ క్రమంలో అక్టోబరు 7న బౌరంపేటలోని బంగారం షాపు పక్కన ఖాళీగా ఉన్న షెట్టర్‌ను అద్దెకు తీసుకొని, అదే రోజు అందులోకి దిగారు. వీరి షట్టర్‌లో నుంచి బంగారం దుకాణానికి ఉన్న గోడకు రంధ్రం చేసి 15 కిలోల వెండి ఆభరణాలను దొంగలించి పరారయ్యారు. ఈ విషయమై దుండిగల్ పోలీసులు, మేడ్చల్ ఏసీపీ నాగేశ్వరరావు కేసుపై ప్రత్యేక దృష్టి సారించారు. చేతన్ ప్రకాష్, కాలు కేజ్ కలురంలను అదుపులోకి తీసుకొని విచారించగా చేసిన నేరాన్ని ఒప్పుకున్నారు. విక్రయించిన వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరో ముగ్గురి కోసం పోలీసులు వెతుకుతున్నారు. విలేకరుల సమావేశంలో దుండిగల్ సీఐ సతీష్, డీఐ బాల్‌రెడ్డి, మేడ్చల్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ నాయుడు, క్రైమ్ టీం ఎస్ఐపీ ఈశ్వర్, హరీష్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న డాక్టర్లు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది

ఎయిడ్స్ నివారణలో భాగస్వాములు కావాలి

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎయిడ్స్ నివారణలో అందరూ భాగస్వాములు కావాలని ప్రముఖ హెచ్ఐవీ వైద్యనిపుణుడు డా.ఎం. సత్యనారాయణ అన్నారు. ఐఎంఏ కూకట్‌పల్లి శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా కేపీహెచ్‌బీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది ప్లకార్డులు పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి డా.ఎస్‌వీఎస్ రవికృష్ణ, మాజీ అధ్యక్షుడు డా. శ్రీధర్‌రావు తదితరులు ఉన్నారు.



భక్త కనకదాసు జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ మహేందర్ తదితరులు

భక్త కనకదాసు సందేశాలు స్ఫూర్తిదాయకం

కూకట్‌పల్లి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): భక్త కనకదాసు సమాజానికి స్ఫూర్తిదాయకమైన సందేశాలు అందించారని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. మోతీనగర్‌లో కురుమ సంఘం ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్‌లో భక్త కనకదాసు జయంతిని సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ మాట్లాడుతూ భక్తకనకదాసు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీజేవైఎం అధ్యక్షుడు లింగమూర్తి, బీజేపీ నాయకులు ఐలయ్య, రవిగౌడ్, శ్రీనివాస చారి, ఓబీసీ మోర్చా సతీష్‌చారి పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా రూ. 29, వంకాయ 28, బెండకాయ 52, పచ్చిమిర్చి 45, కాకరకాయ 36, బీరకాయ 35, క్యాబేజీ 18, బీన్స్ 50, క్యారెట్ 50, గోబీపువ్వు 30, దొండకాయ 28, చిక్కుడుకాయ 50, గోరుచిక్కుడు 45, బీట్‌రూట్ 28, క్యాప్సికం 55, ఆలుగడ్డ 25, కీర 16, సొరకాయ 20, పొట్లకాయ 20, కంద 40, ఉల్లిపొరక 35, చామగడ్డ 26, గుమ్మడికాయ 40, ఎండు మిర్చి 200, అల్లం 100, వెల్లుల్లి 160, పైన పేర్కొన్న ధరలు మంగళవారం రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.